క్లుప్తంగా

పూణె విద్యార్థుల సందర్శన



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం ముల కనూరులోని సహకార గ్రామీణ పరపతి సం ఘాన్ని మంగళవారం పూణె విద్యార్థులు సంద ర్శించారు. వైకుంఠ మెహతా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్ కోర్సులో భాగంగా 58వ బ్యాచ్‌కు చెందిన 17మంది విద్యార్థులు ముల్కనూరు సొసైటీని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం కార్యకలాపాలను రైతులకు సొసైటీ అం దిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇన్స్టిట్యూట్‌కు చెందిన ఎం.భగవతి, ప్రోగ్రాం డైరెక్టర్ స్వప్నీల్ కాంబ్లే తదితరులు ఉన్నారు.

పిల్లల తల్లులకు అవగాహన



నడికూడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్య క్రమంలో భాగంగా మండలంలోని నర్సక్కప ల్లి అంగన్‌వాడీ-1, మండల కేంద్రంలోని అం గన్‌వాడీ కేంద్రం-2లో ప్రీ స్కూల్ సంబంధిం చిన పిల్లల అసెస్మెంట్ కార్డులు, ఐసీడీఎస్ అం దించిన సామగ్రిని ప్రదర్శించి తల్లులకు అవ గాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ హేమలత, టీచర్స్ సంపూర్ణ, వినోద, సరిత, కోడెపాక సుప్రియ, రజిని ఆయాలు మేరీ, సుజాత, రాధ, వనజ, పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ధర్మసాగర్ : ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవే శానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జ్ మైసయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను 4వ తర గతి ప్రవేశానికి మండలస్థాయి ఎంపిక ఈనెల 19న ఉదయం 09 గంటలకు మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఈఓ రాంధన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు 01-9-2016 నుంచి 31-8 -2017 మధ్య జన్మించి ఉండాలని సూచించారు. ఆధార్ కార్డు, స్టడీ, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, 5 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకురావాలని పేర్కొన్నారు. ఫిజికల్ పరీక్షల ద్వారా ఎంపిక విధానం ఉం టుందని తెలిపారు. వివరాలకు ఇన్‌చార్జ్ మైసయ్య ఫోన్ నంబర్ 9908630095 సంప్ర దించాలని కోరారు.

ఎల్కతుర్తి : వివిధ క్రీడా పాఠశాలల్లో 4వ తరగ తిలో ప్రవేశం పొందేందుకు ఆసక్తి గల విద్యా ర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎం ఈఓ చదువుల సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ ఆదేశాల మేరకు హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతిలో ప్రవేశం కోసం మండలస్థాయిలో 20వ తేదీన ఉదయం 9గం టల నుంచి కార్మెల్ స్కూల్ మైదానంలో ఎం పిక చేసి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బోనఫైడ్, స్టడీ, డెట్‌ఆఫ్‌బర్త్, సర్టిఫికేట్స్‌తో విద్యార్థులను మం డలస్థాయిలో జరిగే ఎంపికకు పంపించాలని ఆయన తెలిపారు.

పండ్ల తోటల పెంపకానికి..

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని సన్న, చిన్నకారు రైతులు పండ్లతోటలు పెంచేం దుకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ వీరేశం అన్నారు. భీమదేవరపల్లి మండల పరిధిలో కొత్తగా పండ్ల తోటలు సాగుచేసే రైతు లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వరిసాగు తగ్గించి రైతులను ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధి హామీ పథకంలో పండ్లతోటల పెంప కాన్ని ప్రోత్సహిస్తుందని, చిన్న, సన్నకారు రైతులకు రాయితీ అవకాశం కల్పిస్తుందన్నారు. ఉద్యాన పంటలైన మామిడి, బత్తాయి, నిమ్మ, సపోటా, ఆయిల్ పామ్, డ్రాగన్‌ఫ్రూట్, మునగ, దానిమ్మ వంటి పండ్ల సాగు చేప ట్టాలని సూచించారు. పండ్ల తోటల పెంప కానికి రైతులు ముందుకు రావాలని, జాబ్ కార్డు కలిగిఉన్న రైతులు దరఖాస్తులు చేసు కోవాలని సూచించారు. వివరాలకు గ్రామ పం చాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లను సంప్ర దించాలని కోరారు.

కేంద్రంపై విమర్శలు సరికావు

ఖిలా వరంగల్: రాష్ట్రాభివృద్ధికి మోదీ సర్కార్ కట్టుబడి ఉందని, కేంద్రం నుంచి వరంగల్ జిల్లాకు నిధులు వచ్చినా రాజకీయ లబ్ధి కోసం మంత్రి సురేఖ అసత్య ప్రచార విమర్శలు చేయడం మానుకోవాలని బీజేపీ జిల్లా అధ్య క్షుడు గంట రవికుమార్ సూచించారు. కేంద్రం పై రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. గోదావరి పుష్కరాల కోసం ఆం ధ్రాకు నిధులిచ్చిన కేంద్రం.. తెలంగాణకు పక్ష పాతం చూపిందని చేసిన ఆరోపణలు అవాస్త వమని పేర్కొన్నారు.

ప్రొసీడింగ్ రద్దులో మర్మమేంటో..?

- పరకాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆందోళన
- రచ్చబండ, గృహలక్ష్మి పథకంలో లబ్ధి పొందారని అధికారుల వెల్లడి



భూమి పూజ చేస్తున్న వీర్ల భారతి కుటుంబ సభ్యులు (ఫైల్)

పరకాల : ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం విధించిన నిబంధనలు కొందరు నిరుపేదలను తీవ్ర ఇబ్బందు లకు గురి చేస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లే చేసి..ప్రొ సీడింగ్ కాపీలను పంపిణీ చేసిన తర్వాత రద్దు చేయ డంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. భూమి పూజ చేసి, ఇంటి నిర్మాణ పనులు ప్రారం భించి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే వరకు నమ్మకం లేకుండా పోయిందనేందుకు పర కాల మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల ప్రొ సీడింగ్ రద్దు వ్యవహారమే నిలువుటద్దంగా నిలుస్తోందని స్థానికులు చర్చించుకుంటున్నారు. వాస్తవానికి పరకాల నియోజకవర్గంలో అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా 1,575 ఇళ్లు మంజూరు కాగా వారందరికీ ప్రొసీడిం గ్స్ పంపిణీ చేయగా వారిని ఇందిరమ్మ ఇళ్లకు దూరం చేశారు. ఈ విషయం తెలియక పరకాల మున్సిపాలిటీ పరిధిలో సుమారు 3,550 మందికి పైగా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో మొదటి దశగా 22 వార్డులన్నింటిని కలిపి ఒక్క వార్డుకు 15 నుంచి 30 మంది వరకు 467 మం ది లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరిలో 163 మందికి ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్య క్రమంలో స్వయంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీలు అందించారు. మరో 150 మందికి ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. అంటే 467 మందిలో 313 మందికి మాత్రమే ప్రొసీడింగ్ ఇవ్వనున్నట్లు స్పష్టం కాగా మిగతా వారిపై అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టినట్లు సమాచారం. ప్రొసీడింగ్ అందుకున్న లబ్ధిదారులు ఎంతో సంబురంగా ఇళ్ల నిర్మాణ పను లకు భూమిపూజ చేశారు. కాగా ప్రొసీడింగ్స్ రద్దు చేస్తున్నట్లు అధికారుల నుంచి సమాచారం తెలుసు కున్న లబ్ధిదారులు అవాక్కారు. కొందరైతే తమకు ఇంత అన్యాయం జరుగుతుందని అనుకోలేదని బోరుమని విలపిస్తున్నారు. గతంలో ఇందిరమ్మ 1,2,3 లేదా రచ్చబండ ద్వారా డబ్బులు తీసు కోవడం లేదా బీఆర్ఎస్ హయాంలో గృహలక్ష్మి పథకం ప్రొసీడింగ్స్ తీసుకున్నారనే సమాచారంతో రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించడంతో పలువురు ఆవేదనకు లోనవుతున్నారు. గతంలో తాము ఇళ్లు పొంది ఉంటే అద్దె ఇంట్లో ఎందుకు ఉం టామని, అధికారులను ప్రశ్నిస్తున్నారు.

భూమి పూజతోనే స్టాప్..

స్వయంగా అధికారుల చేతుల మీదుగా ప్రొసీడింగ్ అందుకున్న సంతోషంతో చాలా మంది ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభించారు. అందులో పరకాల పట్టణంలో ఐదుగురికి ఇచ్చిన ప్రొసీడింగ్స్ చెల్లవు అంటూ అధికారులు చెప్పడంతో కంగు తిన్నారు. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల వద్దకు పరుగులు పెడుతు న్నారు. తమకు న్యాయం చేయాలంటున్నారు.

అద్దె ఇంట్లో ఎందుకుంటాం



మేం ఏనాడు ఇందిరమ్మ ఇళ్ల పేరిటా ఒక్క పైసా తీసు కోలేదు. కానీ ఇప్పుడు ఇం దిరమ్మ ఇల్లు ఇచ్చినట్లే ఇచ్చి రద్దు చేయడం చాలా దుఃఖం కలిగిస్తోంది. గతంలో ఇల్లు తీసుకుంటే మేము కిరాయి ఇంట్లో ఎందుకు ఉంటాం. ఇల్లు వచ్చిందంటే ఎంతో సంతోషపడ్డాం. వికలాం గురాలినైనా నాకు, మా కుటుంబానికి అన్యా యం జరుగకుండా ఎమ్మెల్యే చొరవచూపాలి.

– వీర్ల భారతి, 16వ వార్డు

సరైన సమాచారం ఇవ్వలేదు



మున్సిపాలిటీ పరిధిలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. ఇప్పటికే 163 మందికి ప్రొ సీడింగ్స్ ఇవ్వగా చాలా మంది లబ్ధిదారులు భూమి పూజతో పనులు మొదలుపెట్టారు. అయితే కొందరు లబ్ధిదారులు అధికారులకు సరైన సమాచారం ఇవ్వకపోవడంతోనే ప్రొ సీడింగ్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందిన మాట వాస్తవమే.

– వెంకటేశ్, మున్సిపల్ కమిషనర్



తెలంగాణ ప్రభుత్వము
ఇందిరమ్మ ఇండ్లు
మంజూరు పత్రం

ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో ఉన్న భారతి పేరు

అంగన్‌వాడీ కేంద్రంలో పాము కలకలం

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం మాణిక్యా పూర్ గ్రామంలో గల అంగన్‌వాడీ సెంటర్‌లో మం గళవారం పాము సంచరించడం కలకలం రేపింది. పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవర ణలో పల్లెప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడం వలన పాఠశాల పరిసరాల్లో నిత్యం పాములు సంచరిస్తు న్నాయని పలువురు ఆరోపించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్లె పకృతి వనాన్ని మరో చోటుకు మార్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు గతంలో అధికారులకు విన్నవించినప్పటికీ వారు పట్టించు కోలేదని మండిపడుతున్నారు. దీంతో పాఠశాలకు, అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలను పంపించాలంటే భయమేస్తుందని పిల్లల తల్లిదండ్రులు అంటు న్నారు. కాగా పాము సంచరించిన సమయంలో పిల్లలు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.



అంగన్‌వాడీ కేంద్రంలో సంచరిస్తున్న పాము

చెత్త తొలగించిన సిబ్బంది



ఫ్లెక్సీ ప్రదర్శిస్తున్న మున్సిపల్ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

పరకాల : చెత్తాచెదారంతో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు పడుతున్న ఇబ్బందులపై సాక్షి దినపత్రికలో మంగళవారం 'క మిషనర్ సార్.. భరించలేకపోతు న్నాం' అనే కథ నం ప్రచురిత మైంది. దీంతో మున్సిపల్ అధికారులు చర్యలు చేప ట్టారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ ఆదేశాల మేరకు సానిటేషన్ అధికారి ప్రశాంత్ పారిశుద్ధ్య సిబ్బందితో పాఠశాల ఎదుట గల చెత్తాచెదారం తొలగించి ముగ్గులు వేశారు. పాఠశాల ఎదుట చెత్త వేస్తే రూ.500 జరిమానా విధిస్తామని హెచ్చరిస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థులు, ఉపా ధ్యాయులు సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

'భూ భారతి'తో సమస్యల పరిష్కారం



ఐనవోలు : మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విక్రమ్‌కుమార్



శాయంపేట : దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ

ఐనవోలు : భూ భారతి రెవెన్యూ చట్టంతో రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండ లంలోని గర్మిళ్లపల్లిలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ సమ స్యలతో వస్తున్న రైతులకు హెల్ప్‌డెస్క్, ఇతర అధికారులు అందిస్తున్న సేవలను గమనించారు. డీటీ రాజ్‌కుమార్, ఆర్ఐలు రాణి, మల్లయ్య, సూరజ్, సత్యం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పరకాల : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నింటికీ పరిష్కారం దొరుకుతుందని ఆర్డీఓ డాక్టర్ కె.నారాయణ అన్నారు. పట్టణంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో అత్యధికంగా 501 అర్జీలను రెవెన్యూ అధికారులు స్వీకరించారు.

శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామంలో మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వ హించినట్లు తహసీల్దార్ కల్వల సత్యనారాయణ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి 290 మం ది రైతులు దరఖాస్తులు అందించినట్లు తెలిపారు. ఏఎస్ఓ ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది విజయ్, శశికాం త్, తులసి, మోహన్, సంపత్, రాజు, గ్రామ పం చాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



విద్యుత్ తీగలను చూపుతున్న రైతు రాజు

ఐనవోలు : మండలంలోని ఒంటిమామిడిపల్లి, నాగ పురం వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని రైతులు కదుదూరి రాజు, మడిగె మురళి, ఆవునూరి నరేష్, తండ శ్రీను రమణారెడ్డి మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. మిడిల్ పోల్‌లు ఏర్పాటు చేసి సమ స్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. తీగలు తక్కువ ఎత్తులో ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



రాంపూర్‌లో విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్, స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ చేస్తున్న దాతలు

మడికొండ: రాంపూర్‌లోని మండల ప్రాథమిక పాఠ శాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు, బ్యాగులు, నోట్ బుక్స్‌ను మంగళవారం అందజేశారు. రిటైర్డ్ డీఎస్పీ కొత్త వీరారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమార్తె లు డాక్టర్ నిలోహిత, చైతన్య నోట్ బుక్స్ అందజే యగా, న్యూసైన్స్ కళాశాల లెక్చరర్ కుమారి భాగ్య లక్ష్మి, గ్రామానికి చెందిన తక్కళ్లపల్లి రాంగోపాల్ రావు, మానుపాటి సమ్మయ్య స్పోర్ట్స్ డ్రెస్‌లను పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మనోజ్‌కు మార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని అన్నారు. కార్పొరే టర్ సరోజన, మడికొండ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం సంధ్యారాణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ స్రవంతి, హెచ్ఎం రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయు లు లీలారాణి, శంశొద్దీన్, లక్ష్మి, బ్రహ్మచారి, అరుణ, స్వర్ణలత, సీఆర్‌పీ రేణుక పాల్గొన్నారు.

ఆడెపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ఖిలా వరంగల్: వరంగల్ చింతల్ ప్రభుత్వ పాఠ శాల, స్తంభంపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆడెపు ఫౌండేషన్ చైర్మన్ వెంకటేష్ ఆధ్వర్యంలో నోటుబుక్స్, పెన్నులను మంగళవారం పంపిణీ చేశారు. చిలకమారి సంజీవ్, లక్ష్మిపతి, చిదురాల రాజు, ఆడెపు మధుసూదన్, దుస్స శ్రీధ ర్, గుండేటి రాజు, సిద్దరాజు, జోగు రాజేంద్రప్ర సాద్, ఆకారపు శేఖర్, రాజ్‌కుమార్, నవీన్, ఎల్ల య్య, జంపయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు కలగొద్దు

వరంగల్ క్రైం: ట్రైసిటీ పరిధిలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని ట్రాఫిక్ అధికారు లకు ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు సూచించారు. సీపీఓ జంక్షన్, యూనివర్సిటీ జంక్షన్లను మంగళవారం సందర్శించారు. ఫ్రీ లెఫ్ట్ లో వాహనాలు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాల న్నారు. ఫుట్‌పాత్‌లు ఆక్రమణ జరగకుండా చూడా లని అన్నారు.

ఎఫ్‌సీఐలో గుర్తింపు సంఘం ఎన్నికలు

కాజీపేట: భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) కాజీపేట ప్రధాన కార్యాలయంలో మంగళవారం గుర్తింపు సంఘం ఎన్నికలు సజావుగా సాగాయి. బీఎస్‌కే, ఈఎస్‌యూ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫుడ్ కార్పొరే షన ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ యూనియన్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేటగిరి త్రీ అండ్ ఫోర్ ఎంప్లాయిస్ యూనియన్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ అసోసియేషన్లు తమ అభ్యర్థులను బరిలో దింపాయి. ఎన్నికల అధికారు లుగా శివ వెంకట్, రవిప్రకాష్ వ్యవహరించారు. జిల్లాలోని ఎఫ్‌సీఐల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో 126 మంది ఓటర్లకు గాను 123 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇన్‌స్పెక్టర్ సుధా కర్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. తాళ్ల పవన్‌కుమార్, వరుణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మోహన కృష్ణ ఎన్నికలు సరళిని పరిశీలించారు.

యోగా సాధన.. ఆరోగ్యానికి మేలు



రామన్నపేట: ప్రతిరోజు యోగా సాధన చేయడం వల్ల శరీరంలోని చిన్నచిన్న రుగ్మతలు దరిచేరవని ఏవీవీ వాకర్స్ అసోసియేషన్ అధ్య క్షుడు మామిడాల సుధాకర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ మట్టెవాడలోని ఏవీవీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా వాకర్స్‌కు మూడు రోజుల ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈమేరకు మం గళవారం జరిగిన ముగింపు సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వాకింగ్, యోగా రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మహిళా వాకర్స్ వాసవి దేవి, శైలజ, ప్రభ, మంజుల, స్వాతి, గీత, కరుణ, పుష్ప, దీప్తి, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చి అభివృద్ధి మరిచారు

- మాజీ ఎమ్మెల్యే రాజయ్య



ధర్మసాగర్ : మాట్లాడుతున్న రాజయ్య

ధర్మసాగర్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృ ద్ధి చేసిందేమి లేదని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆరోపించారు. మండల కేంద్రంలో మంగ ళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని దేవుళ్లపై ఒట్లు వేసి ఇప్పుడు ముఖం చాటేశారని విమర్శించారు. యాసంగి రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయకుండా ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నిక లు నిర్వహించే ఆలోచనలో ఖరీఫ్ సాగుకు రైతు భరోసా నిధులు జమ చేస్తామని చెప్పడం విడ్డూరం గా ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేత లపై కుట్ర పన్నుతున్నారని, కేసీఆర్, కేటీఆర్‌ను జైలుకు పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకత్వం భయపడేది లేదని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఇం దిరమ్మ ఇళ్ల విషయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనుచరులు డబ్బులు వసూలు చేసి ఇళ్లు ఉన్న వారికే మళ్లీ ఇళ్ల కేటాయిస్తూ జాబితాల్లో పేర్లు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమం లో పార్టీ మండల ఇన్‌చార్జ్ సోమిరెడ్డి, నాయకులు ప్రభుదాస్, వెంకటేశ్, మధు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణు లు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందే కుట్రలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి విమర్శించారు. మండలంలోని మైలారం గ్రామంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు ఎదు ర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్రలో ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గరపడగానే రైతు భరోసాను ఎరగా వేసి ఓట్లు రాల్చే కుట్ర చేస్తుందని ఆరోపిం చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవయ్య, కరణ్‌బాబు, మోహన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

- ఎంపీడీఓ గుండె బాబు



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ బాబు

కమలాపూర్ : చిన్నారులందరిని అంగన్‌వాడీ కేం ద్రాల్లోనే చేర్పించాలని ఎంపీడీఓ గుండె బాబు కోరారు. మండలంలోని శంభునిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులతో అక్ష రాభ్యాసం చేయించారు. అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చిన దుస్తులను చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంగన్ వాడీల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థు లను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి చదివిం చాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్ హేమలత, హెచ్ఎం రత్నాక ర్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు తేజస్విని, గ్రామైక్య సం ఘాల సభ్యులు నిర్మల, కవిత, ఎస్ఎంసీ చైర్ పర్సన్ హరిణి, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

'డెంగీ' నివారణపై అధికారుల అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీపీఓ లక్ష్మీరమాకాంత్

నడికూడ : మండలంలోని కంఠాత్మకూరు గ్రామం లో వారంరోజుల క్రితం రెండు డెంగీ కేసులు నమోదు అవడంతో వైద్యాధికారులు అప్రమత్తమ య్యారు. మంగళవారం గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించి పలువురికి వైద్య పరీక్షలు చేశారు. అనం తరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డ్రై డే చేప ట్టగా జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్ గ్రామంలో ఇంటింటికి తిరిగి పరిసరాలను పరిశీలిం చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ.. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షా లకు సీజన్ వ్యాధులు మలేరియా, డెంగీ, టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రజలకు, అధికారు లకు సూచించారు. ఎంపీడీఓ విమల, ఎంపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి భార్గవి, వైద్య సిబ్బంది డాక్టర్ దివ్య, డాక్టర్ జ్యోతి, సూపర్ వైజర్ ప్రశాంతి, సాంబయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ సోమన్న



మాట్లాడుతున్న కందుకూరి సోమన్న

కమలాపూర్ : జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆ సం ఘం జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న పిలుపు నిచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సం ఘాల ముఖ్య నాయకులతో మంగళవారం కమ లాపూర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డారు. జూలై 7లోగా అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల కమిటీలు పూర్తి చేసి ఎమ్మా ర్పీఎస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేయాల న్నారు. నూతన కమిటీల ఏర్పాటు అనంతరం పద్మశ్రీ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుదామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ శనిగరపు రవీందర్, జిల్లా కో ఇన్‌చార్జ్ చిప్ప లపల్లి సోమశేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు సురేందర్, నాయకులు రమేశ్, వినోద్‌కుమార్, ఐలయ్య, రామ స్వామి, శంకర్ పాల్గొన్నారు.

సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులను తీర్చిదిద్దాలి



ర్యాలీలో పాల్గొన్న ఎంఈఓ ఆనందం, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు

ఐనవోలు : ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమంగా తీర్చిదిద్దాలని ఎంఈఓ పులి ఆనందం సూచిం చారు. మండల కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల (సీడబ్ల్యూఎస్ఎన్)ను మంగళవారం పాఠశా లలో చేర్పించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో బడి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులను పాఠశాలలో చేర్పిం చి మాట్లాడారు. అందరు విద్యార్థులులాగే సీడబ్ల్యూ ఎస్ఎన్ విద్యార్థులు కూడా ప్రతిభ కలిగి ఉంటార న్నారు. వారి ప్రతిభను గుర్తించి వారిలో ఆత్మనూ న్యత భావాన్ని పారగొట్టి ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంక టేశ్వర్‌రావు, బీమళ్ల సారయ్య, ఏఈఆర్‌పీ భవన్, వసంత, సీఆర్‌పీలు రేవతి, రాజ్‌కుమార్, లక్ష్మి, రూప, విజయ, మహేందర్‌రెడ్డి, అశోక్, ఆశ కవిత, అంగన్‌వాడీలు రాజేశ్వరి, సమ్మక్క, పద్మ, రేణుక, యశోద, దీపిక తదితరులు పాల్గొన్నారు.